జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | బుధవారం 14 అక్టోబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 242 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయనం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from / NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967



# బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి




**ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్.. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)**
పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ప్రజల భాగస్వామ్యంతో జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బతుకమ్మ వేడుకల నిర్వహణ, పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె పలు సూచనలు చేశారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు.బతుకమ్మ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించడంతోపాటు, వేడుకలకు సంబంధించిన చిత్రాలు, దృశ్యాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని వాణీ ప్రసాద్ సూచించారు. బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్‌నినో ప్రభావాలు, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు మంజూరైన 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని

# ఇస్రోజివాడిలో ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశ వేడుకలు

సొంతింటి కల సాకారం.. ఆనందోత్సాహాల మధ్య నూతన గృహప్రవేశం
పీఏసీఎస్ డైరెక్టర్ కనుకంటి చిన్న సాయిలు నూతన గృహప్రవేశానికి హాజరైన
పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి సహా వివిధ రంగాల నాయకులు, అధికారులు, గ్రామస్తుల సందడి





# అఖిల భారత స్థాయి కబడ్డీ పోటీల్లో సరస్వతీ

విద్యామందిర్ విద్యార్థుల ఘన విజయం

అఖిల భారత స్థాయి కబడ్డీ పోటీల్లో కామారెడ్డి విద్యార్థుల విజయఢంకా!

నేషనల్ కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న దక్షిణ మధ్య క్షేత్రం జట్టు

ఉత్తరప్రదేశ్ జట్టుపై అద్భుత విజయం..

పాఠశాలకు, కామారెడ్డి ప్రాంతానికి గర్వకారణం

# ఆరోగ్య సేవలపై పురోగతి మెరుగుపడాలి



**డిఎంహెచ్ఓ డాక్టర్ జె. వెంకట్**

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకట్ అన్ని ఆరోగ్య కార్యక్రమాల అమలు, పురోగతి మరియు లక్ష్యాల సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అమలవుతున్న మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు, అసంక్రమిత వ్యాధుల గుర్తింపు మరియు చికిత్స, క్షయ వ్యాధి నిర్మూలన తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.

# ఇస్రోజీవాడి కుర్మా సంఘం అధ్యక్షుడిగా చెట్కూరి అశోక్

**కుర్మా సంఘం నూతన కమిటీ ఎన్నిక.**
**కుల ఐక్యత, అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు!**
**కుర్మా కుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా**
**నూతన అధ్యక్షుడు చెట్కూరి అశోక్**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** కుర్మా కుల ఐక్యతకు పెద్దపీట వేస్తూ.. సంఘం అభివృద్ధే ధ్యేయంగా ఇస్రోజీవాడి గ్రామంలో కుర్మా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో కుర్మా సంఘం సభ్యులు, కుల పెద్దల సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘం నూతన అధ్యక్షుడిగా చెట్కూరి అశోక్‌ను ఎన్నుకున్నారు. క్యాషియర్‌గా కడారి చిన్న మల్లేష్‌తో పాటు పలువురిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. నూతన కమిటీ ఏర్పాటుతో గ్రామంలో కుర్మా సంఘం కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడానికి అవకాశం ఏర్పడిందని సంఘం సభ్యులు అభిప్రాయపడ్డారు.

కుర్మా కులానికి చెందిన ప్రతి ఒక్కరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడం, సంఘాన్ని బలోపేతం చేయడం, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం వంటి లక్ష్యాలతో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంఘం ద్వారా కుల సభ్యుల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తూ, పరస్పర సహకారంతో అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సభ్యులు ఆకాంక్షించారు.

### నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

కుర్మా సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చెట్కూరి అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన కుర్మా కుల పెద్దలకు, సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తనకు లభించిన గౌరవంగా మాత్రమే కాకుండా, కులానికి సేవ చేసే గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. కుర్మా కుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటూ, తన వంతు సేవలను అందిస్తానని అశోక్ స్పష్టం చేశారు. సంఘం సభ్యులందరినీ కలుపుకొని ఐకమత్యంతో ముందుకు సాగుతానని, కుల పెద్దల సలహాలు, సూచనలను పాటిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, సంఘం గౌరవాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కుర్మా కులానికి చెందిన ప్రతి ఒక్కరూ సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, పరస్పర సహకారం, ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. సంఘం బలోపేతానికి సభ్యులందరి సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. నూతన కమిటీలో వీరికి బాధ్యతలు ఇస్రోజీవాడి కుర్మా సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా చెట్కూరి అశోక్, క్యాషియర్‌గా కడారి చిన్న మల్లేష్ ఎన్నికయ్యారు. వీరితో పాటు బలమల్లు, రాజయ్య, అంజయ్య, ప్రవీణ్, రావి, నర్సింలును కమిటీలో సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు సంఘం అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తూ, కుల సభ్యులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడానికి ప్రయత్నించాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. సంఘం ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, అవసరమైన సందర్భాల్లో సభ్యులకు సహకారం అందించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

### కుల ఐక్యతే బలం.. సంఘం అభివృద్ధే లక్ష్యం!

సమాజంలో ఐకమత్యం, పరస్పర గౌరవం, సహకారం ఎంతో ముఖ్యమని కుర్మా సంఘం సభ్యులు పేర్కొన్నారు. సంఘం బలంగా ఉన్నప్పుడే కుల సభ్యుల సమస్యలను సమిష్టిగా పరిష్కరించుకోవడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించవచ్చని తెలిపారు. నూతన కమిటీ నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. నూతన అధ్యక్షుడు చెట్కూరి అశోక్‌కు



పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో కుర్మా సంఘం ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. కుల పెద్దలు, యువత, సంఘం సభ్యుల సహకారంతో మంచి కార్యక్రమాలు చేపట్టి గ్రామంలో సంఘానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

కుర్మా కుల ఐక్యతను చాటుతూ, సంఘం అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

# కోటాలపల్లిలో పంట పొలాలను పరిశీలించిన ఏఈఓ శ్రీనివాస్ రెడ్డి



**పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన వ్యవసాయ అధికారి**
**రైతులకు అందుబాటులో ఉంటూ సాగు వివరాలను తెలుసుకున్న అధికారులు**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం కోటాలపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖకు చెందిన ఏఈఓ శ్రీనివాస్ రెడ్డి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని వివిధ పంటల సాగు పరిస్థితులను పరిశీలిస్తూ పంటల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకున్నారు. రైతులు సాగు చేస్తున్న పంటలను దగ్గరుండి పరిశీలించి వ్యవసాయానికి సంబంధించిన అంశాలపై క్షేత్రస్థాయిలో వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు అందుబాటులో ఉండటం, పంటల పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించడం ప్రాధాన్యత సంతరించుకుంది. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించడం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వ్యవసాయానికి సంబంధించిన అవసరమైన సూచనలు అందించేందుకు అవకాశం ఉంటుంది. గ్రామంలో పంట పొలాల పరిశీలన కార్యక్రమంలో కోటాలపల్లి గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు అవసరమైన సహకారం అందించాల్సిన అవసరం ఉందని ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది.రైతుల సంక్షేమం, పంటల అభివృద్ధికి క్షేత్రస్థాయి పరిశీలనలు దోహదపడతాయని గ్రామస్థులు పేర్కొన్నారూ

# ఉపాధి హామీల పనుల పరిశీలన




**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 13** లింగంపేట మండలంలోని ఎల్లారం, ముస్తాపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ ఆఫీసర్ మలహరి కార్యదర్శులను ఆదేశించారు, అనంతరం గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ పనులను పంచాయతీ రికార్డులను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 13** లింగంపేట మండలంలోని మంబోజి పేట గ్రామంలో బతుకమ్మ నిమజ్జనం కోసం చెరువు వద్ద శుభ్రత పనులు చేపట్టామని సర్పంచ్ కొండం నరసింహులు తెలిపారు, బతుకమ్మ నిమజ్జనానికి వచ్చే మహిళలు భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెరువు పరిసరాలను శుభ్రం చేస్తూ లైటింగ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్ కాశీరాం పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తులో నాణ్యతే లక్ష్యం

**బాధితులకు సత్వర న్యాయం**
**అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత**
**ఎఫ్ఐఆర్ నుంచి చార్జ్‌షీట్ వరకు ప్రతి**
**అంశం స్పష్టంగా నమోదు చేయాలి**
**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలి**
**పోలీస్ స్టేషన్ రైటర్లకు ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర దిశానిర్దేశం**

**కామారెడ్డి, రూరల్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** కేసుల దర్యాప్తులో నాణ్యత, ఖచ్చితత్వం పాటిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించేలా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ సూచించారు. కేసు నమోదు చేసినప్పటి నుంచి దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేసే వరకు ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం, స్పష్టంగా, సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. దర్యాప్తులో చిన్నపాటి పొరపాట్లకు కూడా తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ కేసుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను పెంపొందించాలని ఆయన స్పష్టం చేశారు.

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, సీఐ, డీఎస్పీ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న రైటర్లకు కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీసు శాఖలో కేసుల నిర్వహణ, దర్యాప్తు ప్రక్రియలో రైటర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, వారు తమ విధులను పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.

### ఎఫ్ఐఆర్ నుంచి చార్జ్‌షీట్ వరకు అప్రమత్తత అవసరం

కేసు నమోదు చేసినప్పటి నుంచి దర్యాప్తు పూర్తయ్యే వరకు ప్రతి దశలోనూ అవసరమైన వివరాలను క్రమబద్ధంగా నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వివరాల నుంచి దర్యాప్తులో సేకరించే సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర కీలక అంశాల వరకు ప్రతి విషయాన్ని వాస్తవాల ఆధారంగా నమోదు చేయాలన్నారు. కేసుకు సంబంధించిన రికార్డుల నిర్వహణలో స్పష్టత, ఖచ్చితత్వం ఉండాలని, సంబంధిత పత్రాల్లో తప్పులు దొర్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

సాక్షులు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను వాస్తవాలకు అనుగుణంగా నమోదు చేయడంతోపాటు, సేకరించిన సాక్ష్యాధారాలను పద్ధతి ప్రకారం భద్రపరచాలని సూచించారు. కేసు దర్యాప్తునకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నమోదు చేయడం ద్వారా దర్యాప్తు ప్రక్రియ మరింత పటిష్టంగా మారుతుందని పేర్కొన్నారు. చార్జ్‌షీట్ దాఖలు చేసే సమయంలో కేసుకు సంబంధించిన వివరాలన్నీ సమగ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

### ఆధునిక పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి

ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పోలీసింగ్ విధానాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరుగుతోందని ఎస్పీ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ కేసుల నమోదు, దర్యాప్తు, రికార్డుల నిర్వహణలో మరింత సమర్థత సాధించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవడంతోపాటు, శిక్షణలో నేర్చుకున్న అంశాలను రోజువారీ విధుల్లో అమలు చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.పోలీసు శాఖలో ప్రతి ఒక్కరూ నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ, తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. దర్యాప్తులో నాణ్యత పెరిగినప్పుడే కేసుల పరిష్కారంలో విశ్వసనీయత పెరుగుతుందని, బాధితులకు న్యాయం అందించే ప్రక్రియ మరింత పటిష్టమవుతుందని పేర్కొన్నారు.

### రైటర్లతో స్వయంగా మాట్లాడిన జిల్లా ఎస్పీ

శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రైటర్లతో స్వయంగా మాట్లాడి, శిక్షణలో నేర్చుకున్న అంశాలపై వారికి ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు. కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియ, సంబంధిత రికార్డుల నిర్వహణ వంటి అంశాలపై సిబ్బందిని ప్రశ్నించి, వారు నేర్చుకున్న విషయాలను విధుల్లో ఎలా అన్వయించుకుంటారో తెలుసుకున్నారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని కేవలం కార్యక్రమానికే పరిమితం




చేయకుండా, విధి నిర్వహణలో ఆచరణలో పెట్టాలని సూచించారు.

పోలీసు స్టేషన్లలో రికార్డుల నిర్వహణ, కేసుల వివరాల నమోదు వంటి అంశాల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. విధుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, సమయపాలనకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే దిశగా పనిచేయాలని తెలిపారు.

### ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని పెంపొందించాలి

పోలీసు శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం కలిగేలా అధికారులు, సిబ్బంది తమ విధులను నిబద్ధతతో నిర్వహించాలని ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర సూచించారు. బాధితుల సమస్యలను సున్నితంగా పరిగణనలోకి తీసుకుని, చట్టపరమైన విధానాల ప్రకారం న్యాయం అందించేందుకు కృషి చేయాలన్నారు. కేసుల దర్యాప్తులో పారదర్శకత, ఖచ్చితత్వం, బాధ్యతాయుతమైన పనితీరుకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.ప్రతి కేసును ప్రాముఖ్యతతో పరిశీలిస్తూ, అవసరమైన సమాచారాన్ని సక్రమంగా నమోదు చేసి, దర్యాప్తు ప్రక్రియలో నిబంధనలను పాటించడం ద్వారా పోలీసు వ్యవస్థ పనితీరును మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి పోలీసు సిబ్బంది పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డితోపాటు ఇతర పోలీసు అధికారులు, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, సీఐ, డీఎస్పీ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న రైటర్లు పాల్గొన్నారు.

# స్నేహపురి కాలనీలో వైభవంగా శ్రీ దుర్గామాత కుంకుమార్చన

**శ్రీ దుర్గామాత మండపం వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు**
**కుంకుమార్చనలో పాల్గొన్న 400 మందికి పైగా మహిళలు**
**ప్రతి ఏటా కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ**

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు స్నేహపురి కాలనీలో శ్రీ దుర్గామాత ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గామాత మండపం వద్ద ఘనంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మందికి పైగా మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు సమర్పించారు. అమ్మవారి నామస్మరణలు, భక్తి కార్యక్రమాలతో మండపం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

### 400 మందికి పైగా మహిళలతో సామూహిక కుంకుమార్చన

స్నేహపురి కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమానికి కాలనీతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తూ కుంకుమార్చనలో పాల్గొన్నారు. మహిళలంతా సామూహికంగా పూజలు నిర్వహించడంతో శ్రీ దుర్గామాత మండపం భక్తులతో సందడిగా మారింది. భక్తులంతా అమ్మవారి ఆశీస్సులు పొందాలని ప్రార్థిస్తూ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.కాలనీలో ప్రతి సంవత్సరం శ్రీ దుర్గామాత ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ భక్తిలో ఐక్యతను చాటుతున్న ఉత్సవ కమిటీ ఈసారి కూడా కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### ప్రతి ఏటా కుంకుమ పూజలు, అన్నదానం

ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలోని 17వ వార్డు స్నేహపురి కాలనీలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీ దుర్గామాత మండపం వద్ద కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈసారి కూడా 400 మందికి పైగా మహిళలు కుంకుమార్చనలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు కాలనీవాసుల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని తెలిపారు.





### భక్తి, ఐక్యతకు ప్రతీకగా దుర్గామాత ఉత్సవాలు

శ్రీ దుర్గామాత ఉత్సవాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా కాలనీవాసులందరినీ ఒకచోట చేర్చి సామాజిక ఐక్యతను



పెంపొందిస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తితో పూజలు నిర్వహించడం ఉత్సవాలకు మరింత శోభను తీసుకొచ్చింది. ప్రతి సంవత్సరం సంప్రదాయాలను కొనసాగిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డితో పాటు నరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేష్, డాక్టర్ లక్ష్మీపతి, విజయ్, సంతోష్ రెడ్డి, కిరణ్ రెడ్డి, మారుతి, శ్రీనివాస్ గౌడ్, బాల్ రాజు, బాబు మియా, వినోద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇస్రోజివాడిలో ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశ వేడుకలు

**సొంతింటి కల సాకారం.. ఆనందోత్సాహాల మధ్య నూతన గృహప్రవేశం**

**పీఏసీఎస్ డైరెక్టర్ కనుకంటి చిన్న సాయిలు నూతన గృహప్రవేశానికి హాజరైన**

**పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి సహా వివిధ రంగాల నాయకులు, అధికారులు, గ్రామస్తుల సందడి**





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** సొంతింటి కల ప్రతి ఒక్కరి జీవితంలో ఓ మధురమైన స్వప్నం.. ఆ కల నెరవేరిన వేళ ఆ కుటుంబంలో ఆనందానికి అవధులుండవు. ఎన్నో ఆశలతో నిర్మించుకున్న ఇంట్లోకి అడుగుపెట్టడం ప్రతి కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతి. అటువంటి సంతోషకరమైన వాతావరణం కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ కనుకంటి చిన్న సాయిలు నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ పాలక మండలి సభ్యులు, రాజకీయ నాయకులు, అధికారులు, గ్రామస్తులు హాజరై నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఇందిరమ్మ ఇల్లు.. కుటుంబానికి కొండంత భరోసా!**

ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదు.. అది కుటుంబ సభ్యుల కలలకు ప్రతిరూపం, భవిష్యత్తుకు భరోసా, ఆత్మగౌరవానికి ప్రతీక. సొంతింటిలో ప్రశాంతంగా జీవించాలనే ఆశ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఆ ఆశ నెరవేరినప్పుడు కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది. ఇస్రోజివాడి గ్రామంలో కనుకంటి చిన్న సాయిలు నూతన గృహప్రవేశం సందర్భంగా ఇదే ఆనందం వెల్లివిరిసింది.నూతన గృహంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. గృహప్రవేశ వేడుకకు వచ్చిన ప్రముఖులు, బంధుమిత్రులు, గ్రామస్తులతో ఇల్లు సందడిగా మారింది. నూతన గృహంలో కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని హాజరైన నాయకులు ఆకాంక్షించారు.

**ప్రముఖుల రాకతో సందడిగా గృహప్రవేశ వేడుక**

ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ పాలక మండలి సభ్యులు, మండల అధ్యక్షుడు రాజగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూమిని బాలరాజు, డీసీసీ జనరల్ సెక్రటరీ రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు పార్టీ పీఏ గంగాధర్, అశోక్, సంతోష్, మైపాల్, డీకే స్వామి తదితరులు పాల్గొని గృహప్రవేశ వేడుకను మరింత సందడిగా మార్చారు.అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన, వివిధ గ్రామాలకు చెందిన పీఏసీఎస్ డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యారు. నూతన గృహ యజమాని కనుకంటి చిన్న సాయిలుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

**పీఏసీఎస్ చైర్మన్, పాలక మండలి సభ్యుల హాజరు**

పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, పాలక మండలి సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు తదితర ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన డైరెక్టర్లు, నాయకులు, గ్రామస్తుల మధ్య ఆత్మీయ వాతావరణం నెలకొంది. ఒకరి సంతోషంలో మరొకరు భాగస్వాములు కావడం గ్రామీణ ప్రాంతాల్లోని సామాజిక అనుబంధాలకు నిదర్శనంగా నిలుస్తోంది.గ్రామంలో జరిగే ఇలాంటి శుభకార్యాలు ప్రజల మధ్య పరస్పర సాన్నిహిత్యాన్ని, స్నేహభావాన్ని మరింత పెంపొందిస్తాయి. కనుకంటి చిన్న సాయిలు నూతన గృహప్రవేశానికి హాజరైన నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు.

**సొంతింటి సంతోషం.. జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం!**

ఇల్లు నిర్మించుకోవడం ఒక ఎత్తయితే, ఆ ఇంట్లోకి కుటుంబ సమేతంగా అడుగుపెట్టడం మరో మధురమైన అనుభూతి. నూతన గృహప్రవేశం అనేది కుటుంబ జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. ఇస్రోజివాడిలో నిర్వహించిన ఈ గృహప్రవేశ వేడుక కూడా అలాంటి ప్రత్యేక సందర్భంగా నిలిచింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది.

నూతన గృహంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులందరూ కలిసిమెలిసి సుఖసంతోషాలతో జీవించాలని కార్యక్రమానికి హాజరైన వారు ఆకాంక్షించారు. గ్రామస్తులు, నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గృహప్రవేశ వేడుకలో సందడి నెలకొంది. ఇస్రోజివాడి గ్రామంలో నిర్వహించిన కనుకంటి చిన్న సాయిలు నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆత్మీయతకు, సంతోషానికి ప్రతీకగా నిలిచింది. సొంతింటి కల సాకారం కావడంతో ఆ కుటుంబంలో నెలకొన్న ఆనందం, శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన ప్రముఖుల సమక్షంలో వేడుక ప్రత్యేకతను సంతరించుకుంది.

# కామారెడ్డి జిల్లాలో ఈనెల 15న మెగా జాబ్ మేళా

**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)**కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ నెల గురువారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టరేట్లోని మొదటి అంతస్తులో గల రూమ్ నెంబర్ 121, జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయం, కామారెడ్డి నందు ఈ జాబ్ మేళా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో స్వస్త మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ కామారెడ్డి సంస్థలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

**ఖాళీల వివరాలు...!**

చేరియాల్ బ్రాంచ్ - 10
రామాయంపేట బ్రాంచ్ - 10,మాచారెడ్డి బ్రాంచ్ - 5,పోస్టు: ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ (లోన్ డిస్బర్స్మెంట్ & కలెక్షన్)విద్యార్హత10వ తరగతి నుండి ఏదైనా డిగ్రీ వరకు వయస్సు18 నుండి 30 సంవత్సరాలు జీతం నెలకు రూ. 15,000/- ఇన్సెంటివ్స్ ఇతర సౌకర్యాలు పెట్రోల్ అలవెన్స్, వసతి, భోజన సదుపాయం నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు 2 సెట్ల బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు మరియు ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ 8985612908, 6305743423




కామారెడ్డి జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు.

## శనిగల బస్తాల పంపిణీ



**రకం ఎ బి ఇ జి - 457**

**25 కేజీల బస్తా1000 రూపాయలు**

**280 బస్తాల పంపిణీ**

**-ప్రజాపతి సదాశివనగర్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ రైతువేదికలో వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీ శనగల బస్తాలు రైతులకు పంపిణీ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతి. ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతి మాట్లాడుతూ మంగళవారం సదాశివనగర్ రైతువేదికలో 280 శనిగల బస్తాలు రైతులకు 25 కేజీల ఒక బస్తా 1000 రూపాయలకు ఎన్బీఈజీ - 457 రకం సబ్సిడీ ద్వారా పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు అన్నారు.

## సదాశివనగర్ లో ఆహార భద్రతా అధికారి ఆకస్మిక తనిఖీ

**గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు**

**నిబంధనలు పాటించని వ్యాపారులకు నోటీసులు**



**సదాశివనగర్, అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలో ఆహార భద్రతా అధికారి జి. విక్రమ్ మంగళవారం పలు చిల్లర దుకాణాలు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని దుకాణాల్లో గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులను గుర్తించి, వాటిని వెంటనే తొలగించి పారవేయించారు.ఆహార పదార్థాల నాణ్యతపై అనుమానాలు ఉండటంతో పలు ఉత్పత్తుల నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. అలాగే, ఆహార భద్రతా నిబంధనల ప్రకారం అవసరమైన ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా నమోదు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న పలు సంస్థలను గుర్తించి, సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆహార భద్రతా అధికారి జి. విక్రమ్ మాట్లాడుతూ ప్రతి ఆహార వ్యాపారి తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా నమోదు కలిగి ఉండాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉందన్నారు.ఆహార పదార్థాల నాణ్యతపై అనుమానాలు ఉన్నా, గడువు ముగిసిన ఉత్పత్తులను విక్రయించరాదు అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## కాలబైరవ స్వామికి సింధూర పూజలు





**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి - రామారెడ్డి గ్రామాలలో వెలిసిన పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయం లో స్వామివారికి మంగళవారం సందర్భంగా సింధూర పూజలు నిర్వహించారు. తదుపరి భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం గుప్తా, పూజారులు శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ సహాయకులు నాగరాజు, భరత్, అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్ మెన్ గా బుర్ర నారా గౌడ్



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 13** లింగ పేట మండలం పి ఏ సి ఎస్ సి ఎస్ చైర్మన్ గా బుర్ర నారా గౌడ్ తో పాటు నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించినట్లు సీఈవో పెంటయ్య తెలిపారు నారా గౌడ్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృతజ్ఞతలు తెలిపారు, రైతులకు అండగా ఉంటూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 13** లింగంపేట మండలంలోని జగదాంబ తండాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు, తర్వాత పనులను వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు, కాంట్రాక్టర్లను ఆదేశించారు అనంతరం వి. బి.జి. రాంజీ పనులను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సౌమ్య, కాంట్రాక్టర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల జ్ఞాపకశక్తి కి తోడ్పడే పౌష్టికాహారాలు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 13** ఇప్పుడున్న మన పిల్లల జ్ఞాపకశక్తి పెరగడానికి సరైన పోషకాహారం ఖర్జూరాలు, వాల్నట్స్, గుడ్లు, పెరుగు, ఆకుకూరలు, ఒమేగా-3 ఫ్యాట్ ఫిష్, ఇవన్నీ పెట్టాలి ఆంటీ యాక్సిడెంట్ ల కోసం బెర్రీలు, ఫైబర్ కోసం ఓట్స్ తినిపించాలి. ఇవి మన పిల్లల్లో ఏకాగ్రత, మరియు తెలివితేటల, పెరుగుదలకు ఉపయోగపడతాయని వైద్యులు చెప్తున్నారు.

## అన్న ప్రసాద వితరణ



**శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయం**

**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయం కల్కి ఆలయంలో 2016 నుండి ప్రతి మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,డాక్టర్ బాలు తెలియజేయడం జరిగింది.ఆలయంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,డాక్టర్ బాలు మాట్లాడుతూ వేలాదిమందికి ఆకలిని తీర్చే మహా యజ్ఞంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వేయి యజ్ఞాల పుణ్యఫలితం అన్న ప్రసాద వితరణతో కలుగుతుందని దాతలు ఈ కార్యక్రమానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యుల పుట్టినరోజు,పెళ్లి రోజు సందర్భంగా అన్నదానానికి దాతలు ముందుకు రావాలని అన్నారు. అన్నదానం చేయాలనుకునే దాతలు 9849601438 నెంబర్ సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎర్రం నారాయణ,కొమిరిశెట్టి దిగంబర్,ఎర్రం వినోద్, ప్రభాకర్,స్వరూప,అద్విక్ సాయి,సాయి అద్విత లు పాల్గొనడం జరిగింది.

## రైతులు ఫామ్ ఫౌండ్ నిర్మించుకోవాలి




**జెడ్పి సీఈవో చందర్ నాయక్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(ప్రజాజ్యోతి)** మండలంలోని రామారెడ్డి గ్రామ పంచాయతీ పరిధిలో రాజమ్మ తండాలో విబిజి రాంజీలో చేపట్టిన పంట కుంట ను పరిశీలించడం జరిగింది.ఇట్టి పంట కుంటలో చేపల పెంపకం అజోల పశుగ్రాసం పంటగుంట గట్టుపైన పూలు పండ్లు కూరగాయల మొక్కలను పెంచాలని సూచించడం జరిగింది. మరియు ఎల్ నేను ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు భూగర్భ జలాలు తగ్గుతున్నందున త్రాగు,సాగునీరు ను పొదుపుగా వాడుకోవాలని ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ప్రతి రైతు పంట కుంటలు ప్రతి ఆవాస ప్రాంతానికి ఊట కుంటలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం జరిగింది మరియు మురుగునీరు చెరువులు కుంటలు వ్యవసాయ పొలాలలో ప్రవాహాన్ని నివారించుటకు సోప్ పిట్ లు నిర్మించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా,ఉప సర్పంచ్ నవీన్, ఏపీవో ధర్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు భాస్కరన్న భరోసా!

**దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు, చేతులు అందించేందుకు చర్యలు**

**బీర్కూర్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** దివ్యాంగులకు అండగా నిలిచి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు భాస్కరన్న ముందుకు వచ్చారని బీర్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కాళ్లు, చేతులు కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగులను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

**దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు**

మండలంలోని వివిధ గ్రామాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన దివ్యాంగుల వివరాలను సేకరించి భాస్కరన్న దృష్టికి తీసుకెళ్లనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. అర్హులైన వారికి లండన్ నుంచి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన కృత్రిమ కాళ్లు, చేతులను తెప్పించి అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సహాయంతో దివ్యాంగులు తమ రోజువారీ పనులను మరింత సులభంగా చేసుకుంటూ, ఇతరులపై ఆధారపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దివ్యాంగులకు అండగా నిలిచే ప్రయత్నం దివ్యాంగుల ఇబ్బందులను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. కాళ్లు, చేతులు కోల్పోయిన వారు నిరాశకు గురికాకుండా, వారికి అవసరమైన సహాయాన్ని అందించి జీవితంలో ముందుకు సాగేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. మండలంలోని అర్హులైన దివ్యాంగులు తమ వివరాలను అందిస్తే, వారిని గుర్తించి సహాయం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ





కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్, యువ నాయకుడు మియాపురం శశికాంత్, ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, మండల ఉపాధ్యక్షుడు గొండ్ల శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ గొండ్ల రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ సందుల రవి, వార్డు సభ్యులు కొరిమె రఘు, ప్రశాంత్ యాదవ్, ఇందూరి గజేందర్, లక్ష్మీనారాయణ, హైమద్, జంగం గంగప్ప, చింతం అంబయ్య, మేత్రి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవలపై పురోగతి మెరుగుపడాలి

**డిఎంహెచ్ఓ డాక్టర్ జె. వెంకట్**

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకట్ అన్ని ఆరోగ్య కార్యక్రమాల అమలు, పురోగతి మరియు లక్ష్యాల సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమలవుతున్న మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు, అసంక్రమిత వ్యాధుల గుర్తింపు మరియు చికిత్స, క్షయ వ్యాధి నిర్మూలన తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలని వైద్యాధికారులు మరియు సిబ్బందికి సూచించారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు, గర్భిణీ స్త్రీలందరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భిణీలకుముందస్తు నమోదు ఏఎన్ సి రిజిస్ట్రేషన్ జరిగేలా చూడాలి. గర్భధారణ సమయంలో అవసరమైన అన్ని పరీక్షలు, క్రమం తప్పకుండా చెకప్‌లు, రక్తహీనత పరీక్షలు మరియు ఇతర అవసరమైన వైద్య సేవలు అందించాలి. గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి. హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య పర్యవేక్షణ అందించాలి. ప్రతి గర్భిణీ ప్రభుత్వ వైద్య సేవలను పొందేలా ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల పెంపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల శాతాన్ని గణనీయంగా పెంచాలని డీఎంహెచ్వో ఆదేశించారు. మొత్తం ప్రసవాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాలు 80 శాతానికి మించి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సురక్షిత ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలి. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు గర్భిణీలను నిరంతరం సంప్రదిస్తూ, ప్రసవ తేదీకి ముందుగానే ఆసుపత్రికి తీసుకువచ్చే విధంగా ప్రణాళిక





రూపొందించాలి. తల్లి మరియు శిశువు ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అసంక్రమిత వ్యాధుల కార్యక్రమం, రక్తపోటు, మధుమేహం, ఇతర అసంక్రమిత వ్యాధులకు సంబంధించిన స్క్రీనింగ్, గుర్తింపు, నమోదు మరియు చికిత్స కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రజలందరికీ ఎన్ సి డి స్క్రీనింగ్ నిర్వహించాలి. రక్తపోటు, మధుమేహం బాధితులను గుర్తించి సంబంధిత పోర్టల్‌లో సరైన వివరాలతో నమోదు చేయాలి. ఆధార్ వివరాలు, వ్యాధి నిర్ధారణ వివరాలు మరియు చికిత్సకు సంబంధించిన సమాచారాన్ని సరిచూసుకోవాలి.

ఇప్పటికే గుర్తించిన రోగులకు క్రమం తప్పకుండా మందులు, వైద్య సలహాలు మరియు ఫాలో-అప్ సేవలు అందించాలి.

పెండింగ్‌లో ఉన్న డేటాను పరిశీలించి, పోర్టల్‌లో అవసరమైన సవరణలు పూర్తి చేయాలి. ఈ నెలాఖరులోగా ఎన్ సి డి కార్యక్రమంలో 100 శాతం లక్ష్య సాధనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్య సాధన కోసం క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. టీబి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి, వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలి.

అనుమానిత టిబి రోగుల నుంచి కఫ నమూనాలు సేకరించి పరీక్షలకు పంపాలి. నిర్ధారణ అయిన రోగులకు తగిన చికిత్స అందేలా చూడాలి. టిబి రోగుల కుటుంబ సభ్యులు మరియు సన్నిహితులకు అవసరమైన పరీక్షలు, కాంటాక్ట్ ట్రేసింగ్ నిర్వహించాలి. క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు మరియు సంబంధిత ఆరోగ్య సిబ్బంది. సమన్వయంతో పనిచేయాలి. సేకరించిన కఫ నమూనాలు, పరీక్షల ఫలితాలు మరియు చికిత్స వివరాలను సంబంధిత పోర్టల్‌లో సకాలంలో నమోదు చేయాలి. టీబీ కేసులను ముందుగానే గుర్తించి, చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని డి ఎం హెచ్ ఓ సూచించారు.

**సిబ్బందికి దిశానిర్దేశం...!**

అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణయించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం, రికార్డులు మరియు పోర్టల్ డేటాను సక్రమంగా నిర్వహించడం, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పరిధిలోని ఆరోగ్య కార్యక్రమాల పనితీరును పరిశీలించి, మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు తగిన సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ, సురక్షిత ప్రసవాలు, ఎన్సిడి నియంత్రణ మరియు టీబీ నిర్మూలనే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. సురేష్, డి డి ఎం సంతోష్, ఎన్ సి డి కోఆర్డినేటర్ సిద్ధు, హెల్త్ ఎడ్యుకేటర్ జార్జ్, ఫిమేల్ సూపర్‌వైజర్ రాజమణి, ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏఎన్ఎం లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇస్రోజివాడిలో కనుకంటి చిన్న సాయిలు నూతన గృహప్రవేశ వేడుకలు

ఇస్రోజివాడిలో ఘనంగా నూతన గృహప్రవేశ వేడుకలు

సొంతింటి కల సాకారం.. కనుకంటి చిన్న సాయిలు కుటుంబంలో ఆనందోత్సాహాలు

నూతన గృహప్రవేశానికి హాజరైన పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి

నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్

ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, గ్రామస్తుల సందడి

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** సొంతింటి కల సాకారం కావడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ఎన్నో ఆశలతో నిర్మించుకున్న నూతన గృహంలోకి అడుగుపెట్టిన వేళ కుటుంబ సభ్యుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ కనుకంటి చిన్న సాయిలు నూతన గృహప్రవేశ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ పాలక మండలి సభ్యులు, రాజకీయ నాయకులు, అధికారులు, బంధుమిత్రులు, గ్రామస్తులు హాజరై నూతన గృహ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖుల రాకతో గృహప్రవేశ వేడుక సందడిగా మారింది.

**నూతన వస్త్రాలు అందజేసిన పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి**

కనుకంటి చిన్న సాయిలు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమాని కనుకంటి చిన్న సాయిలుకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సొంత ఇల్లు ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రత్యేకమైన కల అని, ఆ కల నెరవేరినప్పుడు కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిదని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సంతోషంగా, ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రముఖుల రాకతో ప్రత్యేకతను సంతరించుకున్న వేడుకఈ గృహప్రవేశ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ పాలక మండలి సభ్యులు, మండల అధ్యక్షుడు రాజగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూమిని బాలరాజు, డీసీసీ జనరల్ సెక్రటరీ రవి ముఖ్యంగా హాజరయ్యారు. వీరితోపాటు పార్టీ పీఏ గంగాధర్, అశోక్, సంతోష్, మైపాల్, డీకే స్వామి తదితరులు పాల్గొని కనుకంటి చిన్న సాయిలు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఒకే వేదికపై కలుసుకోవడంతో కార్యక్రమంలో ఆత్మీయ వాతావరణం నెలకొంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి, పీఏసీఎస్ డైరెక్టర్ల హాజరుఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన, వివిధ గ్రామాలకు చెందిన పీఏసీఎస్ డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన వారంతా కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో జరిగే ఇలాంటి శుభకార్యాలు ప్రజల మధ్య స్నేహభావాన్ని, పరస్పర అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయి. ఒక కుటుంబంలో జరిగే సంతోషకరమైన సందర్భంలో గ్రామస్తులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు భాగస్వాములు కావడం గ్రామీణ ప్రాంతాల్లోని ఆత్మీయతకు నిదర్శనంగా నిలుస్తుంది.

**సొంతింటి సంతోషం.. కుటుంబానికి చిరకాల మధుర జ్ఞాపకం!**

ఇల్లు అనేది కేవలం నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదు.. అది కుటుంబ సభ్యుల ఆశలకు ప్రతిరూపం, భవిష్యత్తుకు భరోసా, ఆత్మగౌరవానికి ప్రతీక. సొంతింటిలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించాలనే ఆకాంక్ష ప్రతి



ఒక్కరిలో ఉంటుంది. ఆ కల నెరవేరినప్పుడు కలిగే ఆనందం జీవితాంతం గుర్తుండిపోతుంది. ఇస్రోజివాడి గ్రామంలో కనుకంటి చిన్న సాయిలు నూతన గృహప్రవేశ వేడుక కూడా అలాంటి మధురమైన సందర్భంగా నిలిచింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తుల సమక్షంలో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగాయి. నూతన గృహంలో సిరిసంపదలు వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులకు మంచి ఆరోగ్యం, సుఖశాంతులు కలగాలని, వారి జీవితం ఆనందమయంగా సాగాలని కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు ఆకాంక్షించారు.

**ఆత్మీయ పలకరింపులు.. శుభాకాంక్షల సందడి!**

కనుకంటి చిన్న సాయిలు నూతన గృహప్రవేశ కార్యక్రమం గ్రామంలో సందడి వాతావరణాన్ని నెలకొల్పింది. పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలపడం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, గ్రామస్తులు హాజరై కుటుంబ సభ్యులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. సొంతింటి కల సాకారం కావడంతో కనుకంటి చిన్న సాయిలు కుటుంబంలో ఆనందం వెల్లివిరియగా, శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రముఖులు, బంధుమిత్రులు, గ్రామస్తులతో నూతన గృహం సందడిగా మారింది. ఆత్మీయత, అనుబంధాలు, ఆనందోత్సాహాల మధ్య గృహప్రవేశ వేడుక ఘనంగా ముగిసింది.

## 34 మందికి కంటి పరీక్షలు.. 12 మందికి ఆపరేషన్ల కోసం రిఫర్




**బీర్కూర్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** లయన్స్ క్లబ్ బీర్కూర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 34 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, కంటి ఆపరేషన్లు అవసరమైన 12 మందిని బోధన్‌లోని లయన్స్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. కంటి వైద్య సహాయకులు సతీష్ పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్ల కోసం వారిని ఆసుపత్రికి సిఫారసు చేశారు.

పేదలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని నిర్వాహకులు తెలిపారు. అవసరమైన వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, సీనియర్ లయన్ మేకల విఠల్, కిషోర్ ప్రభుదాస్, ఎం.ఏ. రషీద్, కొట్టూరి హన్మండ్లు సేఠ్, లయన్ సభ్యులు, లయన్ సతీష్ యాదవ్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన బార్ కేటాయింపునకు లక్కీడ్రా

**జిల్లా ఆబ్కారీ అధికారి బి.ముకుంద రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** అక్టోబర్ 16న లక్కీ డ్రా90 దరఖాస్తులు స్వీకరణ జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి, బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 12వ తేదీన ముగిసిందని జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియలో మొత్తం 90 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. బార్ కేటాయింపు ప్రక్రియను ఈ నెల 16వ తేదీన ఉదయం 11.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు తమకు అధికారులు జారీ చేసిన రసీదులతో అదే రోజు ఉదయం 10.00 గంటలకు కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని ప్రధాన సమావేశ మందిరానికి హాజరు కావాలని జిల్లా ఆబ్కారీ అధికారి సూచించారు.



చిన్న మల్లారెడ్డిలో బతుకమ్మ సంబరాలు

## తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి..

**ఆటపాటలతో సందడి చేసిన మహిళలు, చిన్నారులు**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో బతుకమ్మ సంబరాలను మహిళలు, చిన్నారులు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, చిన్నారులు వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గునుగు, తంగేడు, బంతి, చామంతి, గులాబీ తదితర తీరొక్క పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా అలంకరించారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళలు, చిన్నారులు బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ఆటపాటలతో గ్రామంలో సందడి నెలకొనగా, పండుగ వేడుకలు అందరిలో ఆనందాన్ని నింపాయి.



**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ**

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం, సంప్రదాయ పాటలు పాడుతూ ఆడిపాడటం ఈ పండుగ ప్రత్యేకత. చిన్న మల్లారెడ్డి గ్రామంలో మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో బతుకమ్మ సంబరాలు కన్నులపండువగా సాగాయి. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ పండుగను ఆనందంగా జరుపుకోవడం విశేషంగా నిలిచింది. గ్రామంలో బతుకమ్మ వేడుకలు మహిళలు, చిన్నారుల మధ్య సంతోషాన్ని నింపడంతో పాటు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పాయి.

## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అండగా లయన్స్ క్లబ్

**బీర్కూర్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సాథెల్లి రాణి, విజయ్ కుటుంబానికి లయన్స్ క్లబ్ బీర్కూర్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్‌ను అందజేశారు. కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించి, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొందాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో ముందుంటూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం లయన్స్ క్లబ్ లక్ష్యమని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు ఇలాంటి సహాయం అందించడం ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, సీనియర్ లయన్ మేకల విఠల్, ఎం.ఏ. రషీద్, కిషోర్ ప్రభుదాస్, కొట్టూరి హన్మండ్లు సేఠ్, లయన్ సభ్యులు, లయన్ సతీష్ యాదవ్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



# అఖిల భారత స్థాయి కబడ్డీ పోటీల్లో సరస్వతీ

విద్యామందిర్ విద్యార్థుల ఘన విజయం

**అఖిల భారత స్థాయి కబడ్డీ పోటీల్లో కామారెడ్డి విద్యార్థుల విజయఢంకా!**

**నేషనల్ కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న దక్షిణ మధ్య క్షేత్రం జట్టు**

**ఉత్తరప్రదేశ్ జట్టుపై అద్భుత విజయం..**

**పాఠశాలకు, కామారెడ్డి ప్రాంతానికి గర్వకారణం**

**కామారెడ్డి, రూరల్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** అఖిల భారత స్థాయి కబడ్డీ పోటీల్లో కామారెడ్డి శ్రీ సరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను చాటుతూ ఘన విజయాన్ని సాధించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బేతుల్‌లో నిర్వహిస్తున్న అఖిల భారత స్థాయి (నేషనల్) కబడ్డీ పోటీల్లో దక్షిణ మధ్య క్షేత్రం తరఫున బరిలోకి దిగిన విద్యార్థులు అద్భుతమైన ఆటతీరుతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని విజయకేతనం ఎగురవేశారు. ఈ విజయంతో పాఠశాల కీర్తిని జాతీయ స్థాయిలో చాటడంతో పాటు కామారెడ్డి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు.

**ఉత్కంఠభరిత పోరులో సత్తా చాటిన క్రీడాకారులు**

మధ్యప్రదేశ్‌లోని బేతుల్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. ఈ పోటీల్లో భాగంగా దక్షిణ మధ్య క్షేత్రం జట్టు, ఉత్తర క్షేత్రం (ఉత్తరప్రదేశ్) జట్టుతో తలపడింది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య క్షేత్రం క్రీడాకారులు అద్భుతమైన వ్యూహాలతో, సమన్వయంతో, పట్టుదలతో ప్రత్యర్థి జట్టును ఎదుర్కొని విజయం సాధించారు. మైదానంలో క్రీడాకారులు ప్రదర్శించిన వేగం, చాకచక్యం, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. జట్టులోని ప్రతి క్రీడాకారుడు సమష్టిగా కృషి చేయడంతో దక్షిణ మధ్య క్షేత్రం జట్టు ప్రథమ స్థానాన్ని సాధించగలిగింది. జట్టుస్ఫూర్తి, క్రమశిక్షణ, నిరంతర సాధన విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

**విద్యార్థుల కఠోర సాధనకు దక్కిన గుర్తింపు**

క్రీడల్లో విజయం సాధించాలంటే పట్టుదలతో కూడిన సాధన, క్రమశిక్షణ, నిరంతర శ్రమ ఎంతో అవసరం. ఈ విషయాన్ని కామారెడ్డి శ్రీ సరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరోసారి నిరూపించారు. పాఠశాల స్థాయి నుంచి క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకుంటూ, శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను జాతీయ స్థాయి పోటీల్లో ప్రదర్శించి తమ సత్తా చాటారు. విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి పాఠశాల చేస్తున్న కృషికి ఈ విజయం నిదర్శనంగా నిలుస్తోంది. విద్యార్థులు సాధించిన ఈ ఘనత ఇతర విద్యార్థులకు సైతం స్ఫూర్తినివ్వనుంది.

**పాఠశాలలో హర్షాతిరేకాలు**

అఖిల భారత స్థాయి కబడ్డీ పోటీల్లో దక్షిణ మధ్య క్షేత్రం జట్టు ప్రథమ స్థానాన్ని సాధించడంతో శ్రీ సరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు, ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు హర్షం వ్యక్తం చేశారు. విజయం సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ, వారి కృషి, పట్టుదల, క్రీడా నైపుణ్యాన్ని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ మరిన్ని



జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, శిక్షకులు, ప్రోత్సాహం అందించిన ప్రతి ఒక్కరినీ అభినందించారు.

**కామారెడ్డి కీర్తిని జాతీయ స్థాయికి చేర్చిన విజయం**

శ్రీ సరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అఖిల భారత స్థాయి కబడ్డీ పోటీల్లో సాధించిన ఈ విజయం పాఠశాలకే కాకుండా కామారెడ్డి ప్రాంతానికి కూడా గర్వకారణంగా నిలిచింది. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విద్యతోపాటు క్రీడలు కూడా కీలకమని ఈ విజయం చాటిచెబుతోంది. జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం ద్వారా కామారెడ్డి విద్యార్థులు తమ ప్రతిభకు హద్దులు లేవని నిరూపించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)**

పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ప్రజల భాగస్వామ్యంతో జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బతుకమ్మ వేడుకల నిర్వహణ, పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె పలు సూచనలు చేశారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు.బతుకమ్మ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించడంతోపాటు, వేడుకలకు సంబంధించిన చిత్రాలు, దృశ్యాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని వాణీ ప్రసాద్ సూచించారు. బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్‌నినో ప్రభావాలు, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు మంజూరైన 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికల తయారీ బాధ్యతలను రెండు వారాల్లోగా అప్పగించాలని సూచించారు. పాక్షికంగా పూర్తయిన హరిత హోటళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో పెట్టుబడులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, నిధుల సమీకరణ, పర్యాటకుల భద్రతకు






ప్రాధాన్యతనిస్తూ సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి మరియు జిల్లా పర్యాటక అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, విద్యాసాగర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎండి సోయల్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# జుక్కల్‌లో బతుకమ్మ సంబరాల జాతర!

**ఆడపడుచుల ఆటపాటలతో మార్మోగిన వేడుకలు.. ఎమ్మెల్యే సతీమణి అర్చన ప్రత్యేక ఆకర్షణ**

**జుక్కల్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జుక్కల్ మండల కేంద్రంలోని గుండూరు రోడ్డులో మంగళవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు–-2026 అంగరంగ వైభవంగా జరిగాయి. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

**బతుకమ్మ పాటలు.. కోలాటాలతో సందడి**

రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో వేడుకల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. సంప్రదాయ వస్త్రధారణలో వచ్చిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ, కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారు. మహిళల ఆటపాటలతో జుక్కల్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన అర్చన**

ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సతీమణి తోట అర్చన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక మహిళలతో ఆత్మీయంగా



మమేకమైన ఆమె స్వయంగా బతుకమ్మను పేర్చి, వారితో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాల్లో పాల్గొన్నారు. ఆమె భాగస్వామ్యంతో మహిళల్లో మరింత ఉత్సాహం నెలకొంది.

**తెలంగాణ సంస్కృతికి పెద్దపీట**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ వేడుకలను నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఒకచోట చేరి తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవం మహిళల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో విజయవంతమైంది. జుక్కల్ గడ్డపై బతుకమ్మల సందడి, ఆడపడుచుల ఆటపాటలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.

# బతుకమ్మ పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి.. సర్పంచ్ బోయిని శంకర్**

**బీర్కూర్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం దామరంచ గ్రామంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బోయిని శంకర్ తెలిపారు. పండుగ సందర్భంగా మహిళలు, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని చెరువు వద్ద, బతుకమ్మ నిమజ్జనం చేసే కుంటల పరిసరాల్లో ఏర్పాట్లు చేపట్టినట్లు సర్పంచ్ వివరించారు. నిమజ్జన ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పండుగకు వచ్చే మహిళలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను గ్రామ ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని,



పండుగ సందర్భంగా పరిశుభ్రతను పాటించాలని సర్పంచ్ సూచించారు. గ్రామంలో పండుగ ఏర్పాట్లను సమన్వయంతో చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇ. శంకర్, నాయకులు లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గర్గుల్ ఘనంగా బతుకమ్మ సంబరాలు



తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి..

ఆటపాటలతో సందడి చేసిన మహిళలు, చిన్నారులు

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో బతుకమ్మ సంబరాలను మహిళలు, చిన్నారులు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, చిన్నారులు వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.గునుగు, తంగేడు, బంతి, చామంతి, గులాబీ తదితర తీరొక్క పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా అలంకరించారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళలు, చిన్నారులు బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ఆటపాటలతో గ్రామంలో సందడి నెలకొనగా, పండుగ వేడుకలు అందరిలో ఆనందాన్ని నింపాయి.

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ**

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం, సంప్రదాయ పాటలు పాడుతూ ఆడిపాడటం ఈ పండుగ ప్రత్యేకత. గర్గుల్ గ్రామంలో మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో బతుకమ్మ సంబరాలు కన్నులపండువగా సాగాయి. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ పండుగను ఆనందంగా జరుపుకోవడం విశేషంగా నిలిచింది.గ్రామంలో బతుకమ్మ వేడుకలు మహిళలు, చిన్నారుల మధ్య సంతోషాన్ని నింపడంతో పాటు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పాయి.

# కాలభైరవ స్వామిని దర్శించుకున్న సొసైటీ చైర్మన్



బొంబోతుల లింగ గౌడ్

**సదాశివనగర్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి వ్యవసాయ శాఖ సొసైటీ చైర్మన్ బొంబోతుల లింగ గౌడ్. రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో వెలిసిన పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామిని దర్శించుకున్నారు. ఆలయం లో స్వామివారికి మంగళవారం సింధూర పూజలు నిర్వహించరు.

**సొసైటీ చైర్మన్ బొంబోతుల లింగ గౌడ్ మాట్లాడుతూ ...!**

దళారుల నుంచి విముక్తి పొందెందుకు సకాలంలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు కలగకుండా ఎల్లారెడ్డి అసెంబ్లీ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. నాపై నమ్మకం ఉంచి నన్ను అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్గా బాధ్యతలు అప్పగించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభు రామచంద్రం గుప్తా,జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారులు శ్రీనివాస్ శర్మ, వంశీ కృష్ణా శర్మ, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గంగ రాజాం గౌడ్, స్వామి,శెట్టిపల్లి బైరయ్య, కాంగ్రెస్ నాయకులు గాండ్ల నర్సింలు,దొడబోయిన రవి,భక్తులు తదితరులు సన్మానాన్ని నిర్వహించారు.

# కిష్టాపూర్‌లో అమ్మ భవాని కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**భక్తులకు అన్నప్రసాద వితరణ.. సేవాభావాన్ని చాటుకున్న కమిటీ సభ్యులు**

**బీర్కూర్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో అమ్మ భవాని కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదానం మహాదానమనే సందేశాన్ని చాటుతూ కమిటీ సభ్యులు భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక భావనతో పాటు పరస్పర సహకారం, ఐక్యతను పెంపొందిస్తాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ భవాని కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కేసుల దర్యాప్తులో నాణ్యతే లక్ష్యం

బాధితులకు సత్వర న్యాయం అందించాలి
ఎఫ్ఐఆర్ నుంచి చార్జ్‌షీట్ వరకు
ప్రతి అంశం స్పష్టంగా నమోదు చేయాలి
జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** ఆధునిక పోలీసింగ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలి రైటర్లతో స్వయంగా మాట్లాడి శిక్షణలో నేర్చుకున్న అంశాలను తెలుసుకున్న జిల్లా ఎస్పీ విధి నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని దిశానిర్దేశం జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర ఐపిఎస్ కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ స్టేషన్లు, సీఐ, డీఎస్పీ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న రైటర్లకు కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ పాల్గొని, కేసుల దర్యాప్తులో నాణ్యత, ఖచ్చితత్వం పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ రైటర్లతో స్వయంగా మాట్లాడి, శిక్షణలో నేర్చుకున్న అంశాలు, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియలపై వారికి కలిగిన అవగాహనను అడిగి తెలుసుకున్నారు. నేర్చుకున్న విషయాలను విధి నిర్వహణలో ఆచరణలో పెట్టాలని సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటి నుంచి చార్జ్‌షీట్ దాఖలు చేసే వరకు కేసుకు సంబంధించిన ప్రతి అంశాన్ని సమగ్రంగా, స్పష్టంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. సాక్షులు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను వాస్తవాల ఆధారంగా నమోదు చేయాలని, సాక్ష్యాధారాల సేకరణ, భద్రపరచడం, కేసు వివరాల నమోదులో ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు నిబద్ధతతో పనిచేయాలని, పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంపొందించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి, ఇతర పోలీసు అధికారులు, జిల్లాలోని పోలీస్ స్టేషన్లు, సీఐ, డీఎస్పీ కార్యాలయాల రైటర్లు పాల్గొన్నారు.

# అక్టోబర్ 21న పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు
అక్టోబర్ 31 వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు
విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు
లఘు చిత్రాలు, ఛాయాచిత్రాల పోటీలు
రక్తదాన శిబిరాలు, అవగాహన ర్యాలీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు
జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కామారెడ్డి జిల్లాలో అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు.

**అమరవీరులకు ఘన నివాళులు**

ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడంతో పాటు, దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం వారు చేసిన ప్రాణత్యాగాలను స్మరించుకోనున్నట్లు పేర్కొన్నారు.

**అక్టోబర్ 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు**

అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, విద్యార్థులు, యువతలో పోలీసు శాఖ సేవలు, విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించేలా అక్టోబర్ 31 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, అవగాహన ర్యాలీలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు, పోలీస్ అమరవీరుల కుటుంబాల పరామర్శ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పోలీసుల విధులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజల భద్రతలో పోలీసుల పాత్రను ప్రజలకు వివరించనున్నారు. పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాల్లో అమరవీరుల త్యాగాలను వివరిస్తూ పాటల కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రధాన కూడళ్లలో అమరవీరుల సంస్మరణ బ్యానర్లను ఏర్పాటు చేయనున్నారు.

**వ్యాసరచన పోటీలు**

విద్యార్థులు, పోలీసు అధికారులు తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీల్లో పాల్గొనవచ్చు. ఒక్కో వ్యాసం 500 పదాలకు మించకూడదు.

**కేటగిరీ....1**

ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో పోలీసుల, పౌరుల పాత్ర.మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర -- విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండగలరు.

**కేటగిరీ....2**

డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులకు సామాజిక మాధ్యమాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర.తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర.పోలీసు అధికారులకు వ్యాసరచన పోటీలు

కేటగిరీ-1 కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు.పోలీసు అధికారుల జీవితాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర -- వాటికి బానిస కాకుండా వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం సద్వినియోగం చేసుకోవడం ఎలా

కేటగిరీ--2 ఎస్ఐ, ఆపై స్థాయి అధికారులకు

ప్రజల మన్ననలు పొందేందుకు పోలీసులు చేయాల్సిన కృషి. పోలీసు వ్యవస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం ఎలా ఈ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు.

**షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు**

జిల్లాలోని విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఛాయాచిత్రకారులు, వీడియో చిత్రీకరణపై ఆసక్తి ఉన్నవారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. పోలీసుల ప్రజాసేవలు, రహదారి భద్రత, సైబర్ నేరాల నివారణ, ప్రజా భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సహాయక చర్యలు తదితర అంశాలపై ఛాయాచిత్రాలు, లఘు చిత్రాలను రూపొందించవచ్చు.

పోటీల్లో పాల్గొనేవారు మూడు ఛాయాచిత్రాలను సమర్పించాలి. ప్రతి ఛాయాచిత్రం 10ఐ8 అంగుళాల పరిమాణంలో ఉండాలి. లఘు చిత్రం మూడు నిమిషాలకు మించకూడదు. లఘు చిత్రాన్ని పూర్తి వివరాలతో కూడిన పెన్‌డ్రైవ్‌లో సమర్పించాలి. జిల్లా స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ లఘు చిత్రాలు, మూడు ఉత్తమ ఛాయాచిత్రాలను రాష్ట్రస్థాయి పోటీల కోసం డీజీపీ కార్యాలయం, హైదరాబాద్‌కు పంపించనున్నారు.

పోటీల ఎంట్రీల సమర్పణకు చివరి తేదీ: అక్టోబర్ 24

పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఛాయాచిత్రాలు, లఘు చిత్రాలను అక్టోబర్ 24వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఐటీ కోర్ విభాగంలో రవి కుమార్‌కు ( 9963308978, 8712526113 ) అందజేయాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ సూచించారు.

అమరవీరుల త్యాగాలు సమాజానికి స్ఫూర్తిదాయకం

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు,త్యాగాలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం వారు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, పోలీసుల సేవలను గుర్తిస్తూ ప్రజల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం






**తక్షణమే ఉద్యగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేయాలి**
**ఆనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి అక్టోబర్ 13**: నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికెషన్స్ వేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. మంగళవారం రోజున భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిజామాబాద్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈసమావేశం కి ముఖ్య అతిధిగా హాజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు నిరుద్యోగులందరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని,జాబ్ క్యాలెండర్ ప్రకటించి నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఎన్నికల మేనిఫెస్టోలో యూత్ డిక్లరేషన్ ని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయిన ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ తో పాటు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు.సమగ్రమైన వివరాలతో జాబ్ క్యాలెండర్ను ప్రకటించి ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వేయాలన్నారు. అదేవిధంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు ఇవ్వాలని,స్వయం ఉపాధి రుణాలపై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించి లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం లేదు.దరఖాస్తులకే పరిమితం కాకుండా అర్హులైన నిరుద్యోగ యువత అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందించాలి. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల్లోనే సుమారు పది లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో 60 లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేయాలని,నిరుద్యోగ యువతకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు.

ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చంద్రకాంత్, సర్దార్, ఆజమ్, రాజు,రవీందర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్ గా వడ్ల విటల్



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 13** లింగంపేట మండలంలోని భవానిపేట గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ గా నియమితులయ్యారు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, గ్రామ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, నా శ్రేయోభిలాషులకు, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు తన నియమాకానికి సహకరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలపై సమీక్ష

**బీర్కూర్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెలలో ఇప్పటివరకు నిర్వహించిన సేవా కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే రానున్న రోజుల్లో చేపట్టనున్న సేవా కార్యక్రమాల ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను సీనియర్ లయన్స్ సభ్యులు, పెద్దలకు వివరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవాలని సూచించారు. సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ మరింత ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, సీనియర్ లయన్ మేకల విఠల్, కిషోర్ ప్రభుదాస్, ఎం.ఏ. రషీద్, కొట్టూరి హన్మండ్లు సేఠ్, లయన్ సతీష్ యాదవ్‌తో పాటు ఇతర లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## గూడెంలో నిరుపేద కుటుంబానికి అండగా గ్రామ పంచాయతీ



నడవలేని మహిళకు వీల్‌చైర్ అందజేత
మానవత్వం చాటుకున్న గూడెం గ్రామ పంచాయతీ
గ్రామ పంచాయతీ నిధులతో సుంకరి లక్ష్మికి వీల్‌చైర్ అందజేత

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని చాటుతూ కామారెడ్డి మండలం గూడెం గ్రామ పంచాయతీ ముందడుగు వేసింది. గ్రామానికి చెందిన సుంకరి లక్ష్మి భర్త రాజయ్య నడవలేని పరిస్థితిలో ఉండటంతో, వారి కుటుంబానికి సహాయం అందించాలనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ నిధులతో వీల్‌చైర్ అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా అవసరంలో ఉన్న వారికి అండగా నిలవాలనే గ్రామ పంచాయతీ సంకల్పం మరోసారి వెల్లడైంది.

**అవసరమైన వారికి సహాయం చేయడమే లక్ష్యం**

గ్రామంలోని ప్రజల సమస్యలను గుర్తించి, వారికి సాధ్యమైనంత సహాయం అందించేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం కృషి చేస్తోంది. ఈ క్రమంలో సుంకరి లక్ష్మి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వీల్‌చైర్ అందించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. నడవలేని పరిస్థితుల్లో ఉన్న వారికి వీల్‌చైర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, రోజువారీ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడే ఇబ్బందులను కొంతవరకు తగ్గించేందుకు ఇది తోడ్పడుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో సహాయం అందించడం, వారి కష్టాల్లో భాగస్వాములు కావడం గ్రామ పంచాయతీ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందించడంతో పాటు, ఆపదలో ఉన్న కుటుంబాలకు మనోధైర్యాన్ని అందిస్తాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగీత, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కోనాపూర్‌లో ఘనంగా సామూహిక కుంకుమార్చన



**50 మంది మహిళలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) అక్టోబర్ 12** : జై దుర్గా భవానీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోనాపూర్ గ్రామంలో మంగళవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు మునుగోటి కృష్ణకుమార్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహం గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చిలివేరి లక్ష్మీ నారాయణ, పొలాస అంజయ్య, టేకుల సంజీవ్, గంగుల లక్ష్మీ నారాయణ, బెజ్జారపు పరమేష్, గంగుల దేవేందర్, కట్టేకోల రాజేష్, ఏలేటి నర్సారెడ్డి, మారంపల్లి ధనుంజయ్, చెక్కిళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం భక్తిభావంతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.

## పదో తరగతిలో ప్రతిభ చాటిన ముదిరాజ్ విద్యార్థినులకు సన్మానం

**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 13** ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2025--26 విద్యాసంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ముదిరాజ్ సంఘానికి చెందిన కె. శ్రావణి 511 మార్కులు, డి. అంజనా 504 మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ముప్కాల్ మండల అధ్యక్షుడు సీహెచ్. రాజు, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, సాయిలు తదితరులు విద్యార్థినులను ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల సభ్యులు పాల్గొన్నారు.

# తడపాకల్లో ఘనంగా కిశోర బాలికల ఆటపాటలు, బతుకమ్మ సంబరాలు

**కిశోర బాలికల సంఘాల్లో ప్రతి బాలిక తప్పనిసరిగా చేరాలి**
**-ఐకెపి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నీలిమ**

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, అక్టోబర్ 13:**14 నుంచి 18 సంవత్సరాల లోపు వయసున్న బాలికలందరూ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కిశోర బాలికల సంఘాల్లో తప్పనిసరిగా చేరాలని ఐకెపి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నీలిమ సూచించారు. మంగళవారం ఏర్గట్ల మండలంలోని తడపాకల్లో నిర్వహించిన కిశోర బాలికల ఆటపాటలు, బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం కిశోర బాలికల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి రక్షణ, ఆరోగ్యం, వ్యక్తిగత అభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాలు, వృత్తి విద్య వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సంఘాల ఏర్పాటును గత వేసవిలో ప్రారంభించిందని నీలిమ తెలిపారు. ఈ సంఘాల ద్వారా బాలికలకు అవసరమైన సూచనలు, సలహాలు అందించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ప్రస్తుతం పాఠశాలలకు దసరా సెలవులు ఉండటంతో కిశోర బాలికల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 'ఆటపాటలు, బతుకమ్మ' కార్యక్రమాన్ని బాలికల ఆధ్వర్యంలో నిర్వహించి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను వారికి వివరించినట్లు చెప్పారు. బతుకమ్మ పండుగలో గునుగు పూలు, తంగేడు పూలు వంటి ప్రకృతిలో సహజంగా లభించే పూలను ఉపయోగించడం ప్రత్యేకత అని నీలిమ వివరించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవించాలని, ఐకమత్యంతో ముందుకు సాగాలని, అందరూ సమానమేననే గొప్ప సందేశాన్ని బతుకమ్మ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు బాలికల్లో ఐక్యతాభావాన్ని, సామాజిక స్పృహను పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం కిశోర బాలికలకు వాలీబాల్, కుర్చీ పరుగు తదితర పోటీలను నిర్వహించారు. బాలికలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం బతుకమ్మ సంబరాల్లో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్, ఐకెపి ఏపీఎం కుంట గంగాధర్, సీసీ రవికుమార్, గ్రామ సంస్థ సహాయకులు, గ్రామ సమాఖ్య పాలకవర్గ సభ్యులు, మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.





# అభివృద్ధే లక్ష్యంగా ముందుకు

**పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు**
**భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నగరంలోని 50, 7,20వ డివిజన్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన కార్పొరేషన్ కౌన్సిల్ లో ప్రతి డివిజన్ కు 20 లక్షల నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని డివిజన్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ కోసం కూడా ఇప్పటికి అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. తొందర్లోనే డీపీఆర్ సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే డివిజన్కు కోటి రూపాయల పనులు కూడా కొన్ని డివిజన్లో ప్రారంభమయ్యాయని, మరికొన్ని ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. అమృత్ 2 పథకం కింద నగరంలో యూజీడీ పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. అయితే పనుల్లో వేగం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి సూచించడం జరిగిందన్నారు. ప్రధానంగా నగరంలో నూతనంగా 9 వాటర్ ట్యాంకుల నిర్మాణం జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నీటి ఎద్దడి లేకుండా పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నా మన్నారు. అలాగే ఇందూరులోనే ఘన చరిత్ర గల అతి పురాతనమైన ఖిల్లా రామాలయ అభివృద్ధిలో భాగంగా రోప్ వే కూడా రాబోతుందన్నారు. ఇటీవల ఇందుకు సంబంధించిన అధికారులు, కంపెనీ ప్రతినిధులు సందర్శించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మేయర్ కూరగాయల ఉమారాణి, 50వ డివిజన్ కార్పొరేటర్ జగదీష్ కులకర్ణి, 7వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, 20వ డివిజన కార్పొరేటర్ న్యాలం సునీత, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కట్లపాము కరిచిన బాలుడి ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** 9 ఏళ్ళ బాలుడికి కట్లపాము కాటుకు గురై తీవ్ర నరాల సంబంధిత సమస్యలతో ఇబ్బందిపడుతుండడంతో నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు బాలుడి ప్రాణాలు కాపాడారు. మంగళవారం నిజామాబాద్ జీజీహెచ్ లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాములు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డా.రాములు కథనం ప్రకారం ఈ నెల 5న కామారెడ్డి జిల్లా బాన్సువాడలో అజాన్ అనే 9 ఏళ్ళ బాలుడిని కట్లపాము కాటు వేసింది. ముందుగా బాలుడిని బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కోసం 6న జీజీహెచ్ కు రిఫర్ చేశారు. నిజామాబాద్ జీజీహెచ్ లోని పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో బాలుడికి తీవ్ర నరాల సంబంధించిన ప్టోసిస్, మాటలు స్పష్టంగా రాకపోవడం లాంటి సమస్యలతో పాటు శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. తక్షణమే స్పందించిన పిల్లల వైద్య నిపుణులు 20 వైల్స్ యాంటి స్నేక్ వెనం అందించడంతో పాటు అట్రోపిన్, నియోస్టిగ్మిన్ చికిత్సను అందించారు. శ్వాస సంబంధిత సమస్య ఎక్కువగా కావడంతో వెంటి లెటర్ పై నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించారు. మూడు రోజుల తర్వాత ఫలితం కనిపించడంతో బాలుడికి వెంటి లెటర్ తొలగించారు. ప్రస్తుతం బాలుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అజాన్ కు అత్యవసర వైద్యం అందించి ప్రాణాలు కాపాడడంలో పిడియాట్రిక్ ప్రొఫెసర్లు శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొపెసర్లు కీర్తి, వారి టీం చేసిన పని పట్ల ప్రశంసించారు. జీజీహెచ్ లో అత్యవసర వైద్య సేవల్లో ప్రైవేట్ కు ఏ మాత్రం తీసిపోకుండా సేవలందిస్తున్నామని డా.రాములు తెలిపారు.



# తోర్తిలో భూముల పునఃసర్వేకు శ్రీకారం!

**రైతులకు భూ హక్కులు, సర్వే**
**విధివిధానాలపై అధికారుల అవగాహన**

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, అక్టోబర్ 13:** ఏర్గట్ల మండలం తోర్తి గ్రామంలో భూముల పునఃసర్వే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో భూ పరిపాలనకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని రైతులకు పునఃసర్వే విధివిధానాలు, భూ హక్కులు, భూముల వివరాల నమోదు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ గ్రామసభలో ఏడీ (ఎస్అండ్ఎల్ఆర్), నలుగురు డీఐఎస్ లు (డిప్యూటీ ఇన్స్పెక్టర్), మండల తాసిల్దార్ జె. మల్లయ్య ,సర్వే బృందం, మండల సర్వేయర్, మండల వ్యవసాయ అధికారి, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. భూముల విస్తీర్ణం, సరిహద్దులు, ఇతర వివరాల్లో ఏవైనా తేడాలు ఉన్నా, సర్వే ప్రక్రియపై అభ్యంతరాలు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. భూముల పునఃసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. గ్రామసభ ద్వారా భూముల వివరాల పరిశీలన, సర్వే విధివిధానాలు, భూ హక్కుల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.





# నీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**ముదిరాజ్ సామాజిక వర్గానికి న్యాయం చేయాలి..**
**బాల్కొండ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు జక్కం అశోక్ డిమాండ్**

**ప్రజాజ్యోతి,బాల్కొండ ప్రతినిధి:**గవర్నర్ కోటాలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్సీ పదవి కల్పించి, గౌరవ శాసనమండలిలో ప్రాతినిధ్యం కల్పించాలని బాల్కొండ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు జక్కం అశోక్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి న్యాయం చేయడంతో పాటు రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా జక్కం అశోక్ మాట్లాడుతూ.. నీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్సీ పదవి కల్పించాలనే డిమాండ్‌కు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు, యువత పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ఆ వర్గం అభ్యున్నతికి మరింత అవకాశం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని ముదిరాజ్ యువతతో పాటు వివిధ ముదిరాజ్ సామాజిక సంఘాల ప్రతినిధులతో చర్చిస్తూ, ఈ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసి, ముదిరాజ్ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరనున్నట్లు వెల్లడించారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రభుత్వం పెద్దపీట వేసి, తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని జక్కం అశోక్ ముదిరాజ్ పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు. నీలం మధు ముదిరాజ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఒకరు

**ఇందల్వాయి అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందల్వాయి రైల్వే గేట్ సమీపంలోని బ్రిడ్జి ప్రాంతంలో ఒకరు పట్టాలపై పడుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా డ్రైవర్ చకాచక్యంగా వ్యవహరించడంతో తృటిలో ప్రాణాలు దక్కించుకున్నాడు, ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుని 108 అంబులెన్స్ లో నిజాంబాద్ జిల్లా కేంద్ర రాష్ట్రపతి తరలించారు, కుటుంబ కహాలతో క్షతగాత్రుడు ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు, ఈ మేరకు క్షతాగాత్రుని ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు, శత గాత్రుడు చల్లగరిగే గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు





# రైల్వే డబుల్ లైన్ కోసం భూసేకరణ



**ఇందల్వాయి, అక్టోబర్ 13: ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో రైల్వే డబుల్ లైన్ నిర్మాణానికి సంబంధించి రైల్వే అధికారులు, సిబ్బంది భూసేకరణ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన స్థలాల వివరాలు, భూముల గుర్తింపు తదితర అంశాలపై అధికారులు పరిశీలన నిర్వహించినట్లు తెలిసింది. డబుల్ లైన్‌తో రైల్వే రవాణాకు మెరుగైన సౌకర్యాలు రైల్వే డబుల్ లైన్ నిర్మాణం పూర్తయితే రైళ్ల రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు రైళ్ల రద్దీ తగ్గేందుకు, రైల్వే రవాణా సామర్థ్యం పెరిగేందుకు అవకాశం ఉంటుందాన్నారు .ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని వివరించారు.భూములు కోల్పోయే రైతుల్లో ఆసక్తి భూసేకరణ ప్రక్రియ నేపథ్యంలో సంబంధిత భూముల యజమానులకు తమ భూముల వివరాలు, సేకరణ పరిధి, పరిహారం వంటి అంశాలపై స్పష్టత అవసరమవుతోంది. భూసేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెల్లడించాలని స్థానికులు ఆశిస్తున్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని 36వ డివిజన్ లో గల నాందేవ్ వాడలో అమ్మవారి మండపాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ ధాత్రిక రేవతి పరమేశ్వర్ ,మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# మంథనిలో అక్రమంగా తరలిస్తున్న 11 ఆవులు పట్టివేత

**మంథని, అక్టోబర్ 13 పెన్ పవర్:** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని కూచిరాజపల్లి వద్ద అక్రమంగా తరలిస్తున్న 11 ఆవులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. రెండు చిన్న ట్రాలీలలో ఆవులను కరీంనగర్‌కు తరలిస్తుండగా పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.
వివరాల ప్రకారం.. ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ సోమన్న, ఎండీ తుఫాన్ కలిసి 11 ఆవులను రెండు చిన్న ట్రాలీలలో కరీంనగర్‌కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో మంథని పట్టణంలోని కూచిరాజపల్లి

# నగరంలో రైల్వే అండర్ పాస్ వన్ సైడ్ మూసివేత

. . రైల్వే డబుల్ ట్రాక్ పనుల కారణంగా ఆర్ యూబి బంద్

. . వాహనాల దారి మళ్లింపు

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ నగర లోని కంఠేశ్వర్ రైల్వే అండర్ బ్రిడ్జి దక్షిణ మధ్య రైల్వే డబుల్ ట్రాక్ వర్క్ చేపట్టడం మొదలు పెడుతున్నందున ఈనెల 16 నుంచి సుమారుగా 45 రోజుల వరకు వాహనాలు బయటకు వెళ్లడానికి ఉన్న ఆర్ యూబి వన్ సైడ్ మూసి వేస్తున్నట్టు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య తెలిపారు. ఎన్టీఆర్ చౌరస్తా వైపు నుంచి జెడ్పి చౌరస్తా, కంఠేశ్వర్ బైపాస్ వెళ్లే దారిలో ఒకవైపు గల రైల్వే అండర్పాస్ విస్తారణ పనులను కావున వాహనదారులు నిజామాబాద్ నగరం లోపలికి వచ్చే వాహనాలు ఆర్మూర్, నిర్మల్, అదిలాబాద్, కరీంనగర్, కామారెడ్డి, హైదరాబాద్ వచ్చే వాహనాలు నేరుగా పాత దారి వెంబటే అనగా, కంఠేశ్వర్ బైపాస్, మీసేవ కంఠేశ్వర్, ఒకవైపు పని పూర్తి అయిన రైల్వే అండర్ పాస్ గుండా ప్రయాణిస్తూ ఎన్టీఆర్ చౌరస్తా చేరుకొని అక్కడి నుండి కుడి చేతి వైపు తిరిగి రైల్వే స్టేషన్ ముందర నుంచి బస్టాండ్ చేరుకోవాలి అని తెలిపారు. నిజామాబాద్ నగరం నుంచి ఆర్మూర్, కరీంనగర్, అదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు దేవీ రోడ్డు రైల్వే ఫ్లై ఓవర్ ని ఉపయోగించి దుబ్బ శివాజీ స్టాచ్యూ,?దుబ్బ రోడ్ లో ప్రయాణిస్తూ దుబ్బా చౌరస్తా ( శ్రీ మహాలక్ష్మి టెంపుల్ ) వద్ద ఎడమ చేతి వైపు మలిపి ఖానాపూర్ చౌరస్తా చేరుకోవాలన్నారు.?అలాగే మహాలక్ష్మి టెంపుల్ దుబ్బ చౌరస్తా నుండి నేరుగా కూడా జిజి కాలేజ్ వద్ద యు?టర్న్ దాకా వెళ్లి బైపాస్ నుండి కంఠేశ్వర్ ?చౌరస్తా చేరుకోవాలన్నారు. హైదరాబాద్, కామారెడ్డి వెళ్లే వాహనదారులు ఎన్టీఆర్ చౌరస్తా,?కోర్ట్ చౌరస్తా, పులాంగ్ చౌరస్తా నుంచి మాధవ నగర్ రైల్వే గేట్ దాటుతూ మాధవ నగర్ బైపాస్ నుండి హైదరాబాద్ రోడ్డు చేరుకోవాలన్నారు. బోధన్, బాన్సువాడ, వర్ని వెళ్లే వాహనాలు యధావిధిగా పాత మార్గమునే అనుసరించి ప్రయాణం సాగించాలని సీపీ కోరారు. నిజామాబాద్ నగర ప్రజలకు ఈ రైల్వే అండర్ పాస్ పనులు పూర్తయ్యే వరకు దారి మళ్ళింపునకు సహకరించాలన్నారు.



# టీబీ రహిత భారత్ దిశగా అడుగులు.

జానకంపేట పోలీస్ శిక్షణ కేంద్రంలో క్షయవ్యాధిపై అవగాహన.. స్క్రీనింగ్ పరీక్షలు.

**ఎడపల్లి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** క్షయవ్యాధి (టీబీ) నిర్మూలనే లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, వ్యాధి నిర్ధారణ పరీక్షలను విస్తృతం చేసే దిశగా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్, జోష్ టీమ్ కార్యక్రమాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో మంగళవారం క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో పాటు టీబీ స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా క్షయవ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాప్తి, నివారణ చర్యలు, అందుబాటులో ఉన్న వైద్య సేవలపై అవగాహన కల్పించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయి చికిత్సతో నియంత్రించవచ్చని వివరించారు. అనుమానిత లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అవగాహనతో పాటు ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్స, సమష్టి కృషితోనే టీబీ రహిత భారత్ లక్ష్యాన్ని సాధించగలమని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీసీఓ డాక్టర్ దేవి నగేశ్వరి, డీపీసీ లక్ష్మణ్, ఎండీ ఆవున్ అహ్మద్ (ఎస్‌టీఎస్), రేడియోగ్రాఫర్ ఖలీద్, టీబీ నోడల్ పర్సన్ దేవేందర్, ఎంఎల్‌హెచ్‌పీ శైలజ, ఆశా కార్యకర్త రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.






# రెడ్ క్రాస్ లో ఎన్నికల్లో గెలిచిన మానిటరింగ్ కమిటీ సభ్యులకు సన్మానం



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన బుస్స ఆంజనేయులు, నరాల సుధాకర్,?రవీందర్ లను కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్,?నాయకులు దేవేందర్, శంకర్ ల సన్మానించారు. మంగళవారం కేర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా సన్మానించారు. గెలుపు ఓటములు సేవకు ప్రతిబంధకం కావని అన్నారు. సేవా దృక్పథంతో ముందుకు వెళ్తున్న మీతో కలిసి వస్తామని రక్తదాన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని స్ఫూర్తిదాయకంగా

# సంస్కార భారతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** వినాయక నగర్ లో గణేశుల బావి వద్ద గల హనుమాన్ విగ్రహం వాడలో సంస్కార భారతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇందూరు ప్రధాన కార్యదర్శి మాధురి మాట్లాడుతూ కష్టసుఖాలను మనిషి మర్చిపోవడానికి ఆటపాటలు మంచి సాహిత్యం తో కూడిన కథలను కష్టాలను చెప్పుకుంటూ వారు పొద్దున్నుంచి సాయంత్రం వరకు చేసిన కష్టాన్ని మర్చిపోవడానికి ఈ బతుకమ్మ పాటలు తోడ్పడతాయని అన్నారు. మంచి బతుకమ్మ తయారు చేసిన వారికి మంచి పాటలు పాడి ఆడేవారిలో ఉత్సాహాన్ని నింపిన వారికి సంస్కార భారతి ద్వారా ఉత్తమ బతుకమ్మ, ఉత్తమ నాయకులు గా బహుమతులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాతృ శక్తి కన్వీనర్ వరలక్ష్మి కోశాధికారి రాధాకృష్ణ, మధుచారి, సాయ రెడ్డి, కే.వీ.రమణాచారి, శ్రీకాంత్, జాగృతి, దామోదర్ రెడ్డి, శ్రీలత పాల్గొన్నారు

# పోలీసుల చొరవతో( సూచిక బోర్డు) టీ జంక్షన్ బోర్డుకు విముక్తి



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, అక్టోబర్ 13:** ఏర్గట్ల మండలంలోని నాగేంద్ర నగర్ నుంచి తాళ్లరాంపూర్‌కు వెళ్లే రహదారిలో ఉన్న టీ జంక్షన్ కూడలి వద్ద చెట్లు పెరిగి బోర్డు కనిపించకుండా పోయింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు కూడలిని గుర్తించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉండటాన్ని గుర్తించిన ఏర్గట్ల ఎస్ఐ పడాల రాజేశ్వర్ చొరవ తీసుకున్నారు. టీ జంక్షన్ కూడలి బోర్డు చుట్టూ పెరిగిన చెట్లను పోలీసుల సహకారంతో తొలగించి, బోర్డు స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టారు. ఈ చర్యతో అటుగా ప్రయాణించే వాహనదారులకు కూడలిని సులభంగా గుర్తించే అవకాశం కలగనుంది. ప్రజల సౌకర్యం, రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ఎస్ఐ పడాల రాజేశ్వర్ చొరవ తీసుకొని చెట్లను తొలగించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి..

# ముగ్గురు అరెస్ట్..

# రూ.17,300 నగదు స్వాధీనం

**మెదక్, అక్టోబర్ 13: పెన్ పవర్:** మెదక్ జిల్లాలో పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు నిఘా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా కూల్చారం మండలం పోతన్‌శెట్టిపల్లి గ్రామంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ వద్ద పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో మెదక్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.17,300 నగదు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిని కూల్చారం గ్రామానికి చెందిన సత్యనారాయణ, శేఖర్, నర్సింలుగా గుర్తించారు. పేకాటకు సంబంధించి కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డితో నిజామాబాద్ జిల్లా నాయకుల భేటీ



**ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి**

**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు భేటీ అయ్యారు. మంగళవారం ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి జిల్లా నాయకులతో ముఖ్యమంత్రిని కలిశారు. సోమవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో నిర్వహించిన మహా నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, పార్టీ నాయకులు ఢిల్లీకి వెళ్లిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి నివాసంలో నిజామాబాద్ జిల్లా నాయకులు ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, జిల్లాలో పార్టీ కార్యకలాపాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అరికెల నర్సారెడ్డి, నగేష్ రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ధర్పల్లి సిఐ రామన్



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ధర్పల్లి సిఐ రామన్ ఆకస్మిక తనిఖీ చేశారు స్టేషన్లోని పరిసరాలను తిరిగి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఎస్ఐకి తెలిపారు అలాగే మండల ప్రజలకు దేవీ నవరాత్రులు దసరా పండుగ ఉత్సవాలు ఎలాంటి అవాంఛని ఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండగలు జరుపుకోవాలని ఆయన ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో సిరికొండ ఎస్సై రామకృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సన్న బియ్యం ఎగుమతికి తెలంగాణ ప్రణాళికలు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పండుతున్న మేలురకం సన్న బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఆసియా, ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల్లోనికొనుగోలుదారులతో దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన 'అంతర్జాతీయ ప్రపంచ వరి సదస్సు (ఐడబ్ల్యూఆర్‌సీ) 2026'లో ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం తన లక్ష్యాలను స్పష్టం చేసింది.ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, తెలంగాణ బియ్యాన్ని నేరుగా కొనుగోలు చేసేందుకుముందుకు రావాలని అంతర్జాతీయ రిటైలర్లు, ఫుడ్ కంపెనీలు, ఎగుమతిదారులను ఆహ్వానించారు. కేవలం దేశీయంగా మిగులు నిల్వలను నిర్వహించడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో అధికవిలువను సృష్టించడంపై దృష్టి సారించామని ఆయన వివరించారు. దేశీయ ఆహార భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.గత సీజన్‌లో తెలంగాణలో 18.5మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందని, ఇది దేశ మొత్తం ఉత్పత్తిలో దాదాపు 12 శాతమని స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. విదేశీ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అధిక నాణ్యత కలిగినసన్న, మేలురకం బియ్యాన్ని బ్రాండెడ్, ట్రేసబుల్ (ఎక్కడ పండిందో గుర్తించే వీలున్న) పద్ధతిలో సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గత ఏడాది ఫిలిప్పీన్స్‌కు 30,000 టన్నులబియ్యాన్ని విజయవంతంగా ఎగుమతి చేసిన అనుభవంతో ఈ కొత్త ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.ఒకవైపు ప్రభుత్వం ఎగుమతులపై దృష్టి సారిస్తుండగా, మరోవైపు రాష్ట్రంలోసన్న బియ్యం ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. 'సన్న బియ్యం' పీడీఎస్ పథకం కింద ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం సేకరించడం, కొన్ని జిల్లాల్లో వరి సాగు తగ్గడం, ఎల్ నినో ప్రభావంపై ఆందోళనల కారణంగా బహిరంగ మార్కెట్‌లో బియ్యం లభ్యత తగ్గింది. దీంతో కొద్ది వారాల క్రితం కిలో రూ.70 ఉన్న సన్న బియ్యం ధర ఇప్పుడు రూ.80-82కి చేరింది. 25 కిలోల బస్తా ధరరూ.2,150 సమీపంలో పలుకుతోంది.ఇదే సమయంలో, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే సేకరణ వ్యయం అధికంగా ఉండటంతో ఎగుమతుల్లో పోటీని తట్టుకోలేకపోతున్నామని కొందరు మిల్లర్లు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. థాయ్‌లాండ్, వియత్నాం నుంచి తక్కువ ధరకే బియ్యం అందుబాటులో ఉండటం మధ్యప్రాచ్యం, పశ్చిమాఫ్రికా మార్కెట్లలో భారత బియ్యంపై ప్రభావం చూపుతోందని వారు పేర్కొంటున్నారు.అయితే, దేశీయ అవసరాలు, రైతుల నుంచి ధాన్యం సేకరణకు తొలి ప్రాధాన్యం ఇస్తూనే ఎగుమతి అవకాశాలను అన్వేషిస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

# రాజకీయాల కన్నా ప్రజా సంతృప్తి కీలకం

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ తెరపై ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వేస్తున్న ఎత్తులు, పైఎత్తులు ప్రత్యర్థులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. రాజకీయ వ్యూహాల్లోనూ, మైండ్ గేమ్‌లోనూ తనదైన దూకుడు ప్రదర్శిస్తున్న రేవంత్.. పాలన విషయానికి వచ్చేసరికి మాత్రం అదే స్థాయిలో సక్సెస్ కాలేకపోతున్నారనే విమర్శలు క్షేత్రస్థాయి నుంచి గట్టిగా వినపడుతున్నాయి. ప్రభుత్వ మార్పుతో సరికొత్త సంచలనాలు వస్తాయని ఆశించిన సామాన్య ప్రజలు.. కనీసం గతంలో అందిన సంక్షేమ పథకాలైనా సక్రమంగా అందుతాయా లేదా అనే సందేహంలో పడిపోయారు.గత బీఆర్ఎస్ హయాంలో అమలులో ఉండి, ప్రజల దైనందిన జీవితంలో భాగమైన కొన్ని పథకాలు రేవంత్ రెడ్డి పాలనలో మందగించడం, అసలు అమలు కాకపోవడం ప్రధాన విమర్శలకు దారితీస్తోంది. కొత్తగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అమల్లో సాంకేతిక, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న సమయంలో, పాత పథకాల పంపిణీలో సైతం ఆలస్యం జరగడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ముఖ్యంగా రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి నిబంధనలు లేకుండా లభించిన రైతు బీమా పథకాలు.. కాంగ్రెస్ తెచ్చిన రైతు భరోసా పేరు మార్పుతో పాటు ఆంక్షలు పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. సాగులో లేని భూములు, గుట్టలకు పెట్టుబడి సాయం కట్ చేస్తామని ప్రకటించినప్పటికీ, అసలైన రైతులకు వానాకాలం, యాసంగి పెట్టుబడి సహాయం అందించడంలో విపరీతమైన ఆలస్యం జరుగుతోందని ప్రతిపక్షాలు , రైతు సంఘాలు మండిపడుతున్నాయి.పేద కుటుంబాల్లో పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్' పథకాల పరిస్థితి కూడా దయనీయంగా మారింది.

# ఢిల్లీలో కాంగ్రెస్ నేతలపై లాఠీ-ఛార్జిను ఖండించిన పన్యాల జైపాల్ రెడ్డి

**ఎల్బీనగర్ :** ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డికి గాయాలు కావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967